



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం, డిసెంబర్ 26, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-




## జననేతకు నీరా'జనం'

వైఎస్సార్ జిల్లా తాతిరెడ్డిపల్లెలో భారీ జనసందోహానికి అభివాదం చేస్తున్న వైఎస్ జగన్

- అభిమాన నేతను చూసేందుకు తరలివచ్చిన పల్లె ప్రజానీకం
- తాతిరెడ్డిపల్లె రామాలయం విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న వైఎస్ జగన్
- దారి పొడవునా రోడ్డుపైకి ఊళ్లకు ఊళ్లు తరలి వచ్చిన వైనం
- 30 కిలోమీటర్ల ప్రయాణానికి ఏకంగా 6 గంటల సమయం
- అనారోగ్యంతో ఉన్న అనుచరులకు ఆత్మీయ పలకరింపు
- కుటుంబ సభ్యులతో కలిసి పులివెందుల సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు
- కుటుంబ సభ్యులతో కలిసి కేట్ కట్ చేసిన మాజీ సీఎం

2లో

# ఆయన ఆదేశాలతోనే నిధుల మళ్లింపు

## సీనియర్ ఐఏఎస్ దానకిశోర్ వాంగ్మూలం!

### ఫార్ములా-ఈ రేసు కేసులో కీలక పరిణామం

- నాలుగు గంటల పాటు ప్రశ్నించిన ఏసీబీ
- పలు అంశాలకు సంబంధించి ఆధారాల సేకరణ
- అరెస్టు వద్దంటూ ప్రభుత్వానికి అర్వింద్ వినతులు
- అప్రూవర్‌గా మార్చుకునే యోచనలో ఏసీబీ
- ఆయన విచారణ తర్వాత కేటీఆర్‌కు నోటీసులు
- కోర్టు తదుపరి ఉత్తర్వుల అనంతరమే?



ఫార్ములా-ఈ కారు రేసు కేసులో కేటీఆర్‌కు ఉచ్చు బిగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాతపూర్వక ఫిర్యాదు ఇచ్చిన ఐఏఎస్ అధికారి దానకిశోర్ వాంగ్మూలాన్ని ఏసీబీ అధికారులు రికార్డు చేశారు.

హైదరాబాద్: ఫార్ములా-ఈ కారు రేసు కేసులో కేటీఆర్‌కు ఉచ్చు బిగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాతపూర్వక ఫిర్యాదు ఇచ్చిన ఐఏఎస్ అధికారి దానకిశోర్ వాంగ్మూలాన్ని ఏసీబీ అధికారులు రికార్డు చేశారు. ఏసీబీకి చెందిన సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ (సీఐయూ) బృందం దానకిశోర్ నుంచి కీలక ఆధారాలు సేకరించింది.



## సీఎం రేవంత్‌రెడ్డితో సినీ ప్రముఖుల భేటీపై దిల్ రాజు ప్రకటన

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిసెంబర్ 26న చిత్ర పరిశ్రమలోని పలువురు ప్రముఖులతో పాటు కలవబోతున్నట్లు ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ప్రకటించారు. కిమ్స్ ఆసుపత్రిలో

2లో

## ఆడారి చేరికపై కూటమిలో చిచ్చు!

బహిరంగంగానే స్పీకర్ అయ్యన్న అసహనం

తెలిసీ ఎందుకు చేశారోనన్న చంద్రబాబు





# ప్రత్యేక సాయంతో ఆదుకోండి

## మోదీకి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి.. ఏపీ విజన్ డాక్యుమెంట్ ప్రధానికి అందజేత

## ఐదేళ్ల రెవెన్యూ లోటు గ్రాంటును.. జగన్ సర్కారు మూడేళ్లలోనే వాడేసింది

- 94 కేంద్ర పథకాల నిధులు దారి మళ్లించారు
- మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు ముడి ఖనిజం ఇవ్వండి
- సీఎం విన్నపాలు.. పోలవరం, అమరావతికి
- నిధులిచ్చినందుకు ప్రధానికి ధన్యవాదాలు
- వచ్చే నెలలో మోదీ రాష్ట్ర పర్యటనపై చర్చ
- అమిత్‌షా, నిర్మల, నడ్డా, కుమారస్వామి, అశ్వినీ వైష్ణవ్‌తో వేర్వేరుగా భేటీ

న్యూఢిల్లీ: స్వర్ణాంధ్ర విజన్-2047ను సాకారం చేసేందుకు అన్ని విధాలా సాయం అందించాలని ప్రధాని మోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసిందన్నారు. ఐదేళ్లలో రావలసిన రెవెన్యూ లోటు గ్రాంటును మూడేళ్లలోనే వాడేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి ప్రత్యేకంగా ఆర్థిక సాయం అందించాలని అభ్యర్థించారు. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా... తమ వంతుగా రాష్ట్రప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను, వాటిని చేరుకునేందుకు సిద్ధం చేసిన ప్రణాళికలను, ఆలోచనలను ప్రధానికివివరించారు.

2లో

# జీవితాంతం అంబేడ్కర్‌ను అవమానించారు

కాంగ్రెస్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ధ్వజం

బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి శతజయంతి ఉత్సవం




హైదరాబాద్: రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్‌ను జీవితాంతం అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి దుయ్యబట్టారు.

2లో



## అంబేడ్కర్ కృషిని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు

- జల సంరక్షణ ప్రాధాన్యతను సైతం పక్కనపెట్టాయి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగ్రహం
- మధ్యప్రదేశ్‌లో కెన్-బెత్వా
- అనుసంధాన ప్రాజెక్టుకు శంకుస్థాపన
- వాజ్‌పేయి స్మారక పోస్టల్ స్టాంప్, నాణెం విడుదల

# సాగు రైతుకే 'భరోసా'!

- రైతు భరోసా పథకంపై కేబినెట్ సబ్ కమిటీ మార్గదర్శకాలు సిద్ధం
- పెట్టుబడి సాయం కోసం ఏడు ఎకరాల సీలింగ్ విధించే అవకాశం
- ఎన్ఆర్ఎస్‌సీ సహకారంతో సాగు భూముల శాటిలైట్ సర్వే
- క్షేత్ర స్థాయిలో సహాయ వ్యవసాయ అధికారులతో నిర్ధారణ
- ఐటీ చెల్లింపుదారులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు పెట్టుబడి సాయం కట్?
- పీఎం కిసాన్ సమ్మాన్ నిధిలోని కొన్ని మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకోనున్న ప్రభుత్వం
- ఈ నెల 30న జరిగే కేబినెట్ భేటీలో ఆమోదం తెలిపే చాన్స్.. సంక్రాంతి నుంచి అమలు



హైదరాబాద్: రాష్ట్రంలో సాగులో ఉన్న భూములకు మాత్రమే పెట్టుబడి సాయం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఖరీఫ్, రబీ సీజన్లలో రైతులు సాగు చేసిన భూమిని శాస్త్రీయ పద్ధతిలో లెక్కగట్టి తదనుగుణంగా 'రైతు భరోసా' మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయనుంది.

2లో



## సీఎం రేవంత్‌రెడ్డితో సినీ ప్రముఖుల భేటీపై దిల్ రాజు ప్రకటన

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిసెంబర్ 26న చిత్ర పరిశ్రమలోని పలువురు ప్రముఖులతో పాటు కలవబోతున్నట్లు ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ప్రకటించారు. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజన పరామర్శించిన అనంతరం ఆయన ఈ ప్రకటన చేశారు. సంధ్య థియేటర్ ఘటన తర్వాత చిత్రపరిశ్రమలో తీవ్ర అలజడి నెలకొంది. అయితే, సంక్రాంతికి భారీ బడ్జెట్ సినిమాలు వస్తున్న నేపథ్యంలో సీఎంతో చిత్ర పరిశ్రమ ప్రముఖులు కలవనున్నారు. సంధ్య థియేటర్ ఘటనతో బెనిఫిట్ షోలు, టికెట్ల ధరలు పెంచడం వంటివి ఉండవని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. దీంతో చిత్ర పరిశ్రమలోని పలువురు ప్రముఖులు ఇదే అంశం గురించి ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు గురువారం ఉదయం 10 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని చిత్ర పరిశ్రమలోని ప్రముఖులతో పాటు తాను కూడా కలవనున్నట్లు దిల్ రాజు తెలిపారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా.. ఇండస్ట్రీ, ప్రభుత్వానికి మధ్య వారధిగా తాను ఉంటానని దిల్ రాజు అన్నారు. సంక్రాంతి రేసులో గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్, సంక్రాంతికి వస్తున్నాం వంటి భారీ సినిమాలు ఉన్నాయి.

## అంబేడ్కర్ కృషిని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు

(మొదటి పేజీ తరువాయి)

ఖజురహో: దేశంలో జల వనరుల అభివృద్ధికి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చేసిన కృషిని కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. 21వ శతాబ్దంలో తగనన్ని జల వనరులతోపాటు వాటి నిర్వహణలో మెరుగ్గా ఉన్న దేశాలే ప్రగతి పథంలో ముందుకు సాగుతాయని స్పష్టంచేశారు. 21వ శతాబ్దంలో నీటి సంరక్షణే అతిపెద్ద సవాలు అని తేల్చిచెప్పారు. బుధవారం మధ్యప్రదేశ్‌లో కెన్%-%బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఖజురహోలో నిర్వహించిన సభలో ప్రసంగించారు. అంబేడ్కర్ అందించిన సేవలను కొనియాడారు. మన దేశంలో జల వనరుల బలోపేతానికి, నిర్వహణకు, డ్యామ్‌ల నిర్మాణానికి అంబేడ్కర్ దార్శనికత, దూరదృష్టి ఎంతగానో దోహదపడ్డాయని తెలిపారు. కేంద్ర జల సంఘం(సీడబ్ల్యూసీ) ఏర్పాటు వెనుక అంబేడ్కర్ కృషి ఉందన్నారు. అతిపెద్ద నదీ లోయ ప్రాజెక్టుల అభివృద్ధికి ఎంతగానో శ్రమించారని పేర్కొన్నారు. జల సంరక్షకుడు అంబేడ్కర్‌ను గత కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏనాడూ పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. జల సంరక్షణ ప్రాధాన్యతను సైతం పక్కనపెట్టాయని విమర్శించారు. ఈ సందర్భంగా దివంగత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా ప్రత్యేక స్మారక పోస్టల్ స్టాంప్, రూ.100 నాణాన్ని మోదీ విడుదల చేశారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా 1,153 అటల్ గ్రామ్ సేవా సదనాల నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ.437 కోట్లతో ఈ సదనాలు నిర్మిస్తారు. నేడు సుపరిపాలన దినోత్సవం జరుపుకుంటున్నామని ప్రధానమంత్రి చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వా జిల్లాలో ఓంకారేశ్వర్ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. నదుల అనుసంధానంలో భాగంగా దౌధన్ సాగునీటి ప్రాజెక్టుకు సైతం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ కెన్%-%బెత్వా నదుల నీటిని నింపిన రెండు కలశాలను ప్రధాని మోదీకి అందజేశారు. రెండు నదుల అనుసంధాన ప్రాజెక్టు నమూనా(మోడల్)లో మోదీ ఈ నీటిని ధారగా పోశారు. ప్రాజెక్టు నిర్మాణాన్ని లాంఛనంగా ఆరంభించారు.




## జీవితాంతం అంబేడ్కర్‌ను అవమానించారు

ఆయనకు భారతరత్న ఇవ్వకపోగా, పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో కనీసం చిత్రపటం కూడా ఏర్పాటు చేయకపోవడం చూస్తే కాంగ్రెస్‌కు అంబేడ్కర్ పట్ల ఎలాంటి చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఇందిరాగాంధీ సహా ఎంతోమందికి భారతరత్న ఇచ్చినా.. కాంగ్రెస్ అంబేడ్కర్‌కు ఇవ్వలేకపోయిందన్నారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా బుధవారం రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేడ్కర్‌ను రెండుసార్లు ఎన్నికల్లో కాంగ్రెస్ కావాలనే ఓడించిందని ఆరోపించారు. ఎన్డీయే హయాంలోనే అంబేడ్కర్‌కు భారతరత్న ఇచ్చామని గుర్తుచేశారు. ఏడాదిపాటు వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వాజ్‌పేయి జీవితం దేశానికి ఆదర్శమని, ఆయన ప్రసంగం వినడానికి దేశం నలుమూలల నుంచి వేలాదిమంది వచ్చేవారన్నారు. కాంగ్రెస్ పార్టీకి అబద్ధాల్లో ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ 70 ఎంఎం సినిమా చూపించి ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. వాజ్‌పేయి అందరికీ స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. దేశభక్తి, అభివృద్ధి, చతుర్భుజి పేరిట జాతీయ రహదారుల నిర్మాణంతో దేశాన్ని ఒక ప్రాంతంతో మరో ప్రాంతాన్ని అనుసంధానించారన్నారు. అన్ని పార్టీల్లోనూ ఆయనను అభిమానించే నేతలు ఉన్నారని చెప్పారు.

# మెదక్ చర్చితో నాకు విడదీయరాని అనుబంధం



సంగారెడ్డి, డిసెంబరు 25 : "నేను పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడే మెదక్ చర్చికి వచ్చాను. మళ్లీ సీఎం హోదాలో ఇక్కడకు వచ్చేలా ఆశీర్వదించాలని ఆనాడు ప్రభువును మొక్కుకున్నాను. ఆ ప్రభువు ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాం. అందుకే మాట తప్పకుండా మళ్లీ మెదక్ చర్చికి వచ్చాను" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా మెదక్ చర్చి నూరేళ్ల వేడుకలకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏ దిక్కూ లేనివారికి ప్రభువే దిక్కు అన్నట్లుగా క్రైస్తవ మిషనరీలు సేవాభావాన్ని చాటుతున్నాయని గుర్తుచేశారు. ఈ సేవల స్ఫూర్తితోనే రాష్ట్రంలో పేదవారికి విద్య, వైద్యం అందిస్తున్నామని తెలిపారు. గురుకులాల బలోపేతం, ఫీజు రీయింబర్స్‌మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీలకు స్ఫూర్తి క్రైస్తవ మిషనరీలేనని అన్నారు. దళిత, గిరిజన క్రైస్తవులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తగిన ప్రాధాన్యం ఇస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, పంట బోనస్, రూ.21 వేల కోట్ల రుణమాఫీలోనూ ఈ వర్గాలకే అధికంగా లబ్ధి చేకూరిందని తెలిపారు. కాగా, వందేళ్ల కిందట ఈ ప్రాంత ప్రజలు కరువు, కాటకాలతో ఇబ్బందిపడుతూ తినడానికి తిండి కూడా లేని సమయాన చర్చి నిర్మాణం జరిగిందన్నారు. మెదక్ చర్చి నిర్మాణంలో పాల్గొన్న ప్రజలకు ప్రతిరోజూ భోజనం పెడుతూ పదేళ్లపాటు శ్రమించి అద్భుతమైన కట్టడాన్ని ఆవిష్కరించారని కొనియాడారు. పనికి ఆహార పథకం, ఉపాధి హామీ పథకాలకు ఈ చర్చి నిర్మాణ విధానమే బీజం వేసిందన్నారు. ఇలాంటి గొప్ప దేవాలయం దేశంలో ఉండడం మన తెలంగాణకే గర్వకారణమని ప్రశంసించారు. చర్చి అభివృద్ధికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రం అభివృద్ధి వైపు నడిచేలా ప్రభువు, భక్తుల ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. మెదక్ జిల్లా అభివృద్ధి విషయంలోనూ తాము చిత్తశుద్ధితో ఉన్నామన్నారు.

**వనదుర్గ అమ్మవారి సన్నిధిలో రేవంత్..**

మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వన దుర్గ అమ్మవారి సన్నిధిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఆలయానికి వచ్చిన తొలి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే కావడం గమనార్హం. కాగా, ప్రభుత్వం తరఫున అమ్మవారికి సీఎం పట్టువస్త్రాలు సమర్పించారు. అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదమంత్రోచ్చారణల నడుమ ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను సీఎం ఆవిష్కరించారు. ఆయన వెంట టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు, నీలం మధు తదితరులు పాల్గొన్నారు.

# సాగు రైతుకే 'భరోసా'!

రైతులు భూమిని సాగు చేశారో లేదో తెలుసుకునేందుకు ప్రతి సీజన్‌లో శాటిలైట్ సర్వే చేయాలని కూడా నిర్ణయించింది. ఇందుకోసం నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ) సహకారాన్ని తీసుకోనుంది. అదే సమయంలో సహాయ వ్యవసాయ అధికారుల (ఏఏఓలు)తో క్షేత్రస్థాయిలో పంటల లెక్కలు సేకరించనుంది. ఎన్ఆర్ఎస్‌సీ సాంతికేతిక పరిజ్ఞానంతో ఏ రైతు ఎంత భూమిలో ఏ పంట సాగు చేశాడనే వివరాలను తీసుకుని.. ఏఏఓలు ఇచ్చే నివేదికలతో సరిపోల్చుకొని రైతు భరోసాను జమ చేయాలనే అభిప్రాయంతో ఉన్నట్టు తెలిసింది. తద్వారా సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం అందించడంతోపాటు రైతులను వ్యవసాయం దిశగా ప్రోత్సహించినట్టు అవుతుందని భావిస్తున్నట్టు సమాచారం. దీని ప్రకారం రైతులకు ఖరీఫ్ (వానకాలం)లో వచ్చే పెట్టుబడి సాయానికి, రబీ (యాసంగి)లో అందే సాయానికి మధ్య కూడా తేడా ఉండే అవకాశం ఉంది. రాష్ట్రంలో రబీలో సాగు విస్తీర్ణం తక్కువగా ఉంటుండటమే దీనికి కారణం. రైతులకు ఆరేళ్లుగా అందుతున్న పెట్టుబడి సాయం 'రైతుబంధు' స్థానంలో... కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న 'రైతు భరోసా' పథకానికి మార్గదర్శకాల రూపకల్పన దాదాపు పూర్తయింది. కొత్త సంవత్సరంలో సంక్రాంతి నుంచి రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించినట్టు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఇటీవల శాసనసభలో ప్రకటించారు కూడా. ఈ నెల 30న జరిగే మంత్రివర్గ సమావేశంలో రైతు భరోసాకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో 'రైతు భరోసా' అమలులో ప్రభుత్వం అనుసరించనున్న విధివిధానాలపై చర్చ జరుగుతోంది.

**ఏడెకరాల సీలింగ్?**

ఇక ఒక రైతుకు గరిష్టంగా ఎన్ని ఎకరాల వరకు రైతుభరోసా పెట్టుబడి సాయం ఇవ్వాలనే విషయంలో మంత్రివర్గ సమావేశంలో స్పష్టత రానుంది. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ఐదెకరాల్లోపు భూమి ఉన్న రైతులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వ పెట్టుబడి సాయం అందుతున్న నేపథ్యంలో... రాష్ట్ర పథకంలోనూ భూమికి సీలింగ్ విధించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సు చేసినట్లు సమాచారం. పదెకరాలలోపు భూమికి మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని తొలుత అభిప్రాయం వ్యక్తమైనా.. మధ్యే మార్గంగా ఏడెకరాల సీలింగ్‌ను అమలు చేయాలని ప్రాథమికంగా నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. పీఎం కిసాన్ పథకంలో ఐదెకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతుకు పెట్టుబడి సాయం అందదు. రాష్ట్ర ప్రభుత్వం అలా కాకుండా ఎంత భూమి ఉన్నా గరిష్టంగా ఏడెకరాలకు రైతు భరోసా సాయం అందించాలని భావిస్తున్నట్టు సమాచారం. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో కుటుంబం యూనిట్‌గా తీసుకున్నారు. రైతు రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే విధానాన్ని అనుసరించి కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని.. ఒక కుటుంబం మొత్తానికి కలిపి రూ. 2లక్షల రుణమాఫీ చేసింది. ఇప్పుడు రైతు భరోసాకు కూడా కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవాలని నిర్ణయించినట్టు సమాచారం. అంటే ఒక కుటుంబంలో ఎంత మంది పేర్ల మీద ఎంత భూమి ఉన్నప్పటికీ... ఆ కుటుంబం మొత్తానికి కలిపి ఏడెకరాలకే ప్రభుత్వ సాయం అందేలా విధి విధానాలు రూపొందించినట్టు తెలిసింది. ఇక గత ఐదేళ్లలో వరుసగా రెండేళ్లపాటు ఆదాయ పన్ను చెల్లించినవారు కుటుంబంలో ఒక్కరున్నా కూడా.. ఆ కుటుంబానికి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వర్తించదు. ఈ విధానాన్ని రైతు భరోసాకు కూడా వర్తింపజేస్తే పెద్ద సంఖ్యలో అర్హులు తగ్గిపోయే అవకాశం ఉంటుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

## ఆయన ఆదేశాలతోనే నిధుల మళ్లింపు

రేసుకు సంబంధించి నాటి ప్రభుత్వానికి, బ్రిటన్‌కు చెందిన ఫార్ములా-ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈవో) సంస్థకు మధ్య జరిగిన ఒప్పందాలు, ఇన్‌వాయిసలు, 2023 సెప్టెంబరు 27న నాటి పురపాలకశాఖ ప్రత్యేక కార్యదర్శి అర్వింద‌కుమార్ నాటి మంత్రి కేటీఆర్‌కు పంపిన ఫైల్ ప్రతులను ఏసీబీ అధికారులు తీసుకున్నారు. దానకిశోర్ ఫిర్యాదులో పేర్కొన్న ప్రతి అంశానికి సంబంధించిన ఆధారాలనూ సేకరించారు. మంగళవారం సాయంత్రం దాదాపు నాలుగు గంటల పాటు దానకిశోర్‌ను ప్రశ్నించారు. ప్రస్తుతం తమకు అందుబాటులో ఉన్న ఫైళ్ల ప్రకారం నిధుల మళ్లింపు అంతా నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని.. దీనికి కర్త, కర్మ, క్రియ అంతా నాటి పురపాలక శాఖ మంత్రి కేటీఆరేనని దానకిషోర్ స్పష్టం చేసినట్లు సమాచారం. నోట్ ఫైల్ తర్వాత ఒప్పందం జరగడానికి నెలపైగానే సమయం పడితే, అంతకుముందే నిధులు విడుదల చేయడం పూర్తిగా నిబంధనల ఉల్లంఘనేనని, అనుమానాస్పద వ్యవహారమని ఆయన పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఎఫ్ఈవోకు, పురపాలక శాఖకు మధ్య గత ఏడాది అక్టోబరు 30న ఒప్పందం జరగ్గా.. అక్టోబరు3, 11వ తేదీల్లోనే ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి రూ.46 కోట్లను ఎఫ్ఈవోకు పంపడంపై ఏసీబీ అధికారులు స్పష్టత తీసుకున్నట్లు సమాచారం.

**సీఎసను పరిగణనలోకి తీసుకోకుండానే..**

ఏ శాఖకు సంబంధించి అయినా నాన్ బడ్జెట్ నిధులు వాడాలంటే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమాచారం ఇచ్చి ఫైళ్లను ఆర్థిక శాఖకు పంపాల్సి ఉంటుందని, సీఎం లేదా సంబంధిత మంత్రి ఆమోదిస్తేనే ఇది సాధ్యం అవుతుందని, కేటీఆర్ ఆదేశాల మేరకే తాను నిధులను పంపానని అర్వింద‌కుమార్ అంగీకరించిన విషయాన్ని దానకిశోర్ అధికారులకు చెప్పినట్లు తెలిసింది. అర్వింద‌కుమార్ అప్పట్లో పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హోదాలో ఉండడంతో సీఎసని కూడా పరిగణనలోకి తీసుకోకుండా ఫైళ్లను నడిపించారని తెలుస్తోంది. గత ఏడాది జనవరిలో శాంతికుమారి సీఎసగా నియమితులైనప్పటికీ పురపాలకశాఖ ఫైళ్లు ఆమె వద్దకు రాకుండానే పరుగులు తీసేవని సమాచారం. ఈ క్రమంలో అర్వింద‌కుమార్‌ను విచారించిన తర్వాతే కేటీఆర్‌కు నోటీసులు ఇవ్వాలని ఏసీబీ అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఒకటిరెండు రోజుల్లో అర్వింద‌కుమార్‌కు నోటీసులు ఇవ్వనున్నట్లు సమాచారం. అయితే హైకోర్టు కేటీఆర్‌కు ఇచ్చిన గడువు ఈ నెల 30నముగుస్తుండడంతో ఆ తర్వాతే నోటీసులకు వెళ్లాలా? అని కూడా ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఈ కేసు నుంచి తనను బయటపడేయాలని, అరెస్టు వరకు వెళ్లకుండా చూడాలని అర్వింద‌కుమార్ ప్రభుత్వానికి సందేశాలు పంపుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన్ను అప్రూవర్‌గా మార్చుకొని దర్యాప్తులో ముందుకు వెళ్లే యోచన కూడా చేస్తున్నట్లు సమాచారం.

## రేవతి కుటుంబానికి రూ.2 కోట్ల సాయం

కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రేవతి కుమారుడు శ్రీతేజ్‌ను బుధవారం దిల్ రాజుతో కలిసి అల్లు అరవింద్ మరోసారి పరామర్శించారు శ్రీతేజ్ ఆరోగ్యంపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద అల్లు అరవింద్ మాట్లాడుతూ.. శ్రీతేజ్ కోలుకుంటున్నాడని, అతని ఆరోగ్య పరిస్థితి మెరుగ్గానే ఉన్నట్లు వైద్యులు చెప్పారని తెలిపారు. శ్రీతేజ్ శరీరంలో పూర్తి స్థాయిలో కదలికలు వచ్చాయని చెప్పారన్నారు. అతని ఆరోగ్యం పూర్తిస్థాయిలో మెరుగు పడేంతవరకు అన్నిరకాల వైద్య చికిత్సలు అందించడానికి తమవైపు నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. శ్రీతేజ్ త్వరగా కోలుకుని మనందరితో కలిసి తిరుగుతాడని ఆశిస్తున్నట్లు చెప్పారు. వారి కుటుంబానికి చేయదలచుకున్న ఆర్థిక సాయానికి సంబంధించి ప్రభుత్వ ప్రతినిధిగా దిల్ రాజుకు అందజేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఆ కుటుంబానికి ఏ కష్టం వచ్చినా తాము అండగా ఉంటామన్నారు. శ్రీతేజ్ కోలుకుంటున్నాడని, వెంటిలేటర్, ఆక్సిజన్ లేకుండా 72 గంటలుగా శ్వాస తీసుకోగలుగుతున్నాడని ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. అతని కుటుంబానికి అల్లు అర్జున్, నిర్మాతలు, దర్శకుడి తరఫున రూ.2 కోట్ల సాయం అందజేశామన్నారు. గురువారం సినీ పరిశ్రమకు చెందిన పెద్దలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తున్నామని చెప్పారు. ఈ మేరకు ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ ఇచ్చారని తెలిపారు. కాగా, ఉదయం 10 గంటలకు బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో నిర్వహించనున్న ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితోపాటు ఒకరిద్దరు ఇతర మంత్రులు, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు, హోంశాఖ అధికారులు కూడా పాల్గొననున్నారు. సినీ పరిశ్రమ నుంచి నటుడు చిరంజీవితోపాటు నిర్మాతలు నాగవంశీ, అల్లు అరవింద్, సురేషబాబు మరికొంత మంది నిర్మాతలు, దర్శకులు పాల్గొనే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఈ సమావేశంలో సినీ పరిశ్రమకు సంబంధించిన ప్రధాన సమస్యలపై చర్చించనున్నారు.

**శ్రీతేజ్‌ను పరామర్శించిన జానీ మాస్టర్**

కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను బుధవారం కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పరామర్శించారు. శ్రీతేజ్‌ను చూడగానే త్వరగా కోలుకుంటున్నట్లు కనిపించాడని, ఇందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. శ్రీతేజ్ కుటుంబానికి తనవైపు నుంచి, సినిమా కొరియోగ్రాఫర్స్ అసోసియేషన్ తరఫున అండగా ఉంటామని చెప్పారు. తనపై ఉన్న కేసు గురంచి ప్రస్తావించగా.. ప్రస్తుతం కేసు కోర్టు పరిధిలో ఉన్నందున ఆ విషయంపై తాను మాట్లాడలేనన్నారు.



## రాయికల్ మండలం లో ఘనంగా అటల్ బిహారి వాజ్ పాయి శత జయంతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 25

భారతీయ జనతా పార్టీ మాజీ ప్రధానమంత్రి , భారతరత్న అటల్ బిహారీ వాజ్ పాయి శతజయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి , భారతరత్న అటల్ బిహారీ వాజ్ పాయి జయంతి కార్యక్రమం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఉదేశిస్తూ నాయకులు మాట్లాడుతూ ధివంగత మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయిని ఈరోజు యావత్ దేశం స్మరించుకుంటోంది. దేశానికి అయన అందించిన సేవలను గుర్తు చేసుకుంటోంది అని తెలిపారు. అటల్ జీ దేశానికి చేసినటువంటి సేవను వారు తీసుకొచ్చినటువంటి సంస్కరణలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తొగిటి లక్ష్మీనారాయణ, మాజీ ఎంపిటిసి రాజనాల మధు కుమార్, బూత్ అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్, గ్రామ సీనియర్ నాయకులు శివనీతి కిష్టయ్య, పాలడుగు రామన్న, బాలపెల్లి ఆనందం, దేశవేని శ్రీనివాస్, గంగారెడ్డి, అరవింద్, సురేష్ స్వామి, బత్తిని శ్రీనివాస్, లింగారెడ్డి, రాజారెడ్డి, రాజు, పరమేష్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## అష్టదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞ కరపత్రాల ఆవిష్కరణ.

కోరుట్ల డిసెంబర్ 25. వార్త మిర్రర్ సనాతన ధర్మ ప్రచారం సమితి ఆధ్వర్యంలో జనవరి 1,2025 నుండి జనవరి 7,2025 వరకుకోరుట్ల పట్టణం, వాసవి కల్యాణ భవనములో శృంగేరి పీఠం ఆస్థాన పౌరాణికులు పురాణ ప్రవర బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వర శర్మ గారిచే నిర్వహించనున్న "అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞము" ఆహ్వాన కరపత్రాల ఆవిష్కరణ వాసవి కళ్యాణ భవనములో జరిగింది. ఈ కార్యక్రమం లో పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ధర్మో రక్షతి రక్షితః అనే శాస్త్ర వాక్యం ప్రకారం ఈ విశ్వానికి ధర్మమే మూలం. అట్టి ధర్మాచరణ విషయాలన్నింటినీ వేద వ్యాస మహర్షి పద్దెనిమిది పురాణాల ద్వారా సమాజానికి అందించారు.లోక కళ్యానాన్నీ కోరే మన పురాణ విజ్ఞానం మనం తెలుసుకోవడం,వచ్చే తరాలకు అందించడం మనందరి బాధ్యత. పూర్వం నైమిశారణ్యం లో శౌనకాది మహా మునులకు సూత మహర్షి ద్వారా చెప్పబడిన 18 పురాణాల ప్రవచనంతో మన కోరుట్ల పట్టణమే నైమిషారణ్యంగా సుప్రసిద్ధ పౌరాణికులు బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వర శర్మ, ద్వారా మారబోవుచున్నది. ఒక్క పురాణ పురాణ శ్రవణం దొరకడమే ఎంతో పుణ్య ఫలం. ఎన్నో జన్మల పుణ్య ఫలంగా మన కోరుట్ల పట్టణంలో లభిస్తున్న ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.



## స్ఫూర్తి డిగ్రీ మహిళా కళాశాలలో ఘనంగా చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

### విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును ఇవ్వడమే మా చైర్మన్ లక్ష్యం

రామంతపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

రామంతపూర్ స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, కళాశాలలో చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ కు కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి ,అధ్యాపకులు విద్యార్థినిలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ మా కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ఎప్పుడూ మాతో మనం కష్టపడి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలని తెలుపుతారని అన్నారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు



## హయత్ నగర్ పి ఎస్ లో సైబర్ క్రైమ్ అవెంజర్స్ ప్రోగ్రాం లో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు బోడ వెంకటరమణా గౌడ్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో సైబర్ క్రైమ్ అవెంజర్స్ కార్యక్రమంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు, సైబర్ క్రైమ్ ఫిర్యాదులను ఆన్లైన్లో నివేదించడానికి భారత ప్రభుత్వం యొక్క చొరవ, ఈ పోస్టల్ మహిళలు మరియు పిల్లలపై సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదులను మాత్రమే అందిస్తుందని అన్నారు, ఫిర్యాదులతో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా చట్టాన్ని అమలు చేసి పోలీసులచే పరిష్కారం అవుతాయని తక్షణ చర్య కోసం ఫిర్యాదులను దాకాలు చేసినప్పుడు సరైన మరియు ఖచ్చితమైన వివరాలను అందించడంలో అత్యవసరం అన్నారు అత్యవసర పరిస్థితుల్లో లేదా సైబర్ నేరాలు కాకుండా ఇతర నేరాలను నివేదించడానికి స్థానిక పోలీసులను సంప్రదించాలని అన్నారు జాతీయ పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 112 జాతీయ మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181 మరియు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 నెంబర్లను వాడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై లింగారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు బోడ వెంకటరమణ గౌడ్, పలువురు పోలీస్ సిబ్బంది ప్రముఖులు పాల్గొన్నారు

# భారతరత్నమాన్యశ్రీ అటల్ బిహారీ వాజ్పేయి ఘనంగా శత జయంతి

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 25:( వార్త మిర్రర్ )

నారాయణపురం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు మండల కేంద్రంలో అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ వాజ్ పాయ్ దేశ ప్రధానిగా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకువచ్చినటువంటి మహనీయుడని,ప్రధానమంత్రి సడక్ యోజన పథకం ద్వారా దేశంలోని ప్రతి పల్లెకు రోడ్లను వేయించడంతో పాటుగా భారతదేశాన్ని ప్రపంచంలోని అగ్రదేశాల సరసన నిలబెట్టడం కోసం అను పరీక్షలను సైతం విజయవంతంగా నిర్వహించినటువంటి గొప్ప దార్శనికుడు అటల్ బిహారీ వాజ్పేయి చూపిన మార్గంలోనే ఈనాటి భారత ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగుతుందని వారి యొక్క శతజయంతిని పురస్కరించుకొని సుపరిపాలన దినోత్సవ వేడుకలను సంవత్సర కాలం పాటు నిర్వహించాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు దాసోజు వెంకటాచారి,జిల్లా నాయకులు వంగరి రఘు,మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్,ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి,బీజేవైఎం మండల అధ్యక్షులు ఉష్కాగుల గిరిబాబు గౌడ్,ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ్ రెడ్డి,మండల నాయకులు



నర్రి నరసింహ,సీనియర్ నాయకులు గూడూరు ఇంద్రసేనారెడ్డి,వీరమల్ల జంగయ్య గౌడ్,గూడెల్లి బాలరాజు నెల్లికంటి శ్రీశైలం యాదవ్,గంజి అనిల్,జరుపుల వినోద్ కుమార్,నెల్లికంటి నరసింహ యాదవ్, భూత్ అధ్యక్షులు వంటల గణేష్ యాదవ్,గజం భద్రయ్య,సాయి,శివకుమార్, వాంకుడోత్ హాతీరామ్ నాయక్,సుర్వి గాలయ్య గౌడ్,రాజు నాయక్ మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గుడిసె దగ్ధం బాధితులకు జనయేత్రీ ఫౌండేషన్ రూ.20,000, స్టీల్ సామాను సహాయం

మిర్యాలగూడ, డిసెంబర్ 25-( వార్త మిర్రర్) మిర్యాలగూడ గాంధీనగర్ 35వ.వార్డ్ కు చెందిన నిరుపేద కుటుంబం దాసరి సతీష్, స్వప్న పురి గుడిసే షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమవ్వడంతో జనయేత్రీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునిర్ అహ్మద్ షరీఫ్ కుటుంబాన్ని పరామర్శించి విచారం వ్యక్తం చేసి వెంటనే 25కేజీ ల బియ్యం కూరగాయలు నిత్యావసర సరుకులు, రూ.20000లు, స్టీల్ సామాన్లు జనయేత్రి ఫౌండేషన్ ఆఫీసులో బుధవారం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ పరిసర ప్రాంతాలలో ప్రతి ఒక్కరికి, ప్రమాద సమయంలో, చేయూతనివ్వాలని, ప్రతి ఒక్కరు మానవత దృక్పథం కలిగిన ఉండాలని కోరారు.ఫౌండేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఏఎస్ఐ పల్లె కిషోర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబ పూరి గుడిసే కాలిపోవడం బాధాకరం ఆదుకుంటామమన్నారు.కైరలీ స్కూల్ కరస్పాండెంట్. అహ్మద్ మాట్లాడుతూ కూలిపనులు చేసుకునే కుటుంబం గుడిసె దగ్ధం చాలా బాధాకరం, దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలన్నారు.డాక్టర్ బాలాజీనాయక్ మాట్లాడుతూ దాసరి సతీష్, స్వప్న నిరుపేదల కుటుంబం వారికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని విధాల సహకారం, సహాయం చేస్తామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా మాట్లాడుతూనిరుపేదలకు అండగా కులమతాల కచ్చితంగా ఫౌండేషన్ అన్నివేళలా, సహాయం చేస్తుందని, దాతలంతా ముందుకు వచ్చి సహాయం చేయాలన్నారు. ఫౌండేషన్ ద్వారా ఇంకా కొంతమంది దాతలు వచ్చినట్లయితే వారికి ఆర్థిక సహాయం చేయడంలో బాగుంటుందన్నారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దైద శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేద కుటుంబానికి ఇంటిని ఇవ్వాలని, దాతల ద్వారా సహాయం చేసిన డాక్టర్ మునిర్ కు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కుటుంబానికి ముందుగా అండగా నిలిచిన ఫౌండేషన్ నిలిచిందన్నారు.సామాజిక సేవకుడు అవిరెండ్ల సందీప్ కుమార్ మాట్లాడుతూ పరిసర ప్రాంతంలో ఎవరికైనా ప్రమాదం జరిగితే



ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని, డాక్టర్ మునీర్ పిలుపు మేరకు మా ఇల్లు వారికి స్వచ్ఛందంగా ఉండడానికిచ్చామన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దైద కిరణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ నిరుపేద కుటుంబం గుడిసే షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమై నిరాశ్రయులుగా ఉన్న వారికి వెంటనే డాక్టర్ మునీర్ సహాయ సహకారాలు అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నల్గొండ జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ బాలాజి, నిర్వాహకులు, కైరలీ కాన్సెప్ట్ స్కూల్ నిర్వాహకులు అహ్మద్,నల్గొండ జిల్లా జనయేత్రి ఫౌండేషన్ అధ్యక్షులు పల్లెకిషోర్ కుమార్, ప్రధానకార్యదర్శి తాజ్ బాబ,ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ నాగు, యాదగిరి, అమీర్ అలీ, షాహిర్, చరణ్, సీతారాం, రాఘవ, రఫీ,రషీద్, శంకర్, సత్యం, షేక్ రూహిద్ పాల్గొన్నారు

# దేశవాళి ఆవుపాలు పెరుగు నెయ్యి గౌహ ఉత్పత్తులు వాడడం వ్యవసాయం చేసే గౌరవం

### కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గోమహా పాదయాత్ర లో 18 రాష్ట్రాలు 6900 కిలోమీటర్లు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 25బాలకృష్ణ గురు స్వామి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గోమహా పాదయాత్రలో భాగంగా దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలు 6900 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ చౌటుప్పల పట్టణ కేంద్రానికి గోమాతతో వచ్చారు. ఈ సందర్భంగా శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వారికి స్వాగతం పలకడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ హిందూ సంఘాలు గోమాత సంఘాలు వివిధ పార్టీల నాయకులు ముఖ్యంగా పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు మరియు మహిళలు మంగళహారతులతో గోమాతను బాలకృష్ణ స్వామిని స్వాగతించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ గురుస్వామి మాట్లాడుతూ ఈ గోరక్ష మహా పాదయాత్ర ముఖ్య ఉద్దేశం దేశవాళీ గవులను ఎడ్లను కాపాడాలని గో ఉత్పత్తులను వాడి గో ఆధారిత వ్యవసాయం చేసి ఈ మట్టిని మనం నివసిస్తున్న భూమిని ఈ పర్యావరణాన్ని కాపాడి సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యకరంగా జీవించే విధంగా వైజ్ఞానిక పరంగా గోసంతతి వల్లే కలిగే ప్రయోజనాలు ఊరూరా చాటిచెబుతూ గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని అన్ని జాతులు అన్ని కులాలు అన్ని మతాలు అన్ని పార్టీలు రాజకీయ నాయకులకు విజ్ఞప్తి చేస్తూ దేశ ప్రజలందరూ బాగుండాలని చేస్తున్న ఈ మహా యజ్ఞానికి సహకరిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు.ఆవు పాలు పెరుగు నెయ్యి గోమూత్రము పేడ గోమయ్యము వీటిని పంచగవ్యాలంటారు అవి పౌష్టిక ఆహారాలు కాక అద్భుతంగా పనిచేసే దివ్య ఔషధాలు అమృత తూల్యము పరమ పవిత్రం పంచగవ్య చికిత్సల ద్వారా ఎన్నో రకాల భయంకరమైన రోగాలు కూడా అతి సులభంగా తగ్గిపోతున్నాయి గోవులను రక్షించాలని గో సేవ చేయాలనుకునే ప్రతి ఒక్కరు కూడా స్వచ్ఛమైన దేశవాళి ఆవుపాలు పెరుగు నెయ్యి గౌహ ఉత్పత్తులు వాడడం వ్యవసాయం చేసే గౌరవం ఈ భూమిని పర్యావరణాన్ని కాపాడుకుందాం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్ గురుస్వామి కంచరకుంట్ల వెంకటరెడ్డి గురుస్వామి, రాపోలు విగ్నేష్



గురుస్వామి దేవాలయ ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గురుస్వామి కోశాధికారి అంతటి రాము గురు స్వామి, పెద్దగోని రమేష్ గౌడ్ స్వామి, గో మహా పాదయాత్రకు మద్దతు తెలిపిన వివిధ పార్టీల నాయకులు 18వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర సుర్వి నరసింహా గౌడ్, మోగదాల రమేష్ గౌడ్, బొడిగె బాలకృష్ణ గౌడ్ చెరుకు లింగస్వామి గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి రామనగోని శంకర్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉడుగు వెంకటేష్ గౌడ్, దాసోజు బిక్షమాచారి, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా గుర్రం వెంకటేశం, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, గుండెబోయిన అంజయ్య, గురుస్వామి చెవ్వ గోనివెంకటేష్ గౌడ్, చెరుకు అశోక్ గౌడ్, చెవ్వగొని మహేష్ గౌడ్, అమృతం అశోక్, డాక్టర్ అనిల్ స్వామి, గుండెబోయిన శ్రీశైలం, సుక్క సుదర్శన్, పల్చం రాజేష్, శశికాంత్, తూర్పాటి వెంకటేష్ , కందుల వెంకటేష్ గౌడ్, సుర్వి గణేష్ గౌడ్, గుత్తికొండ సుధీర్, రామకృష్ణ, రాజశేఖర్, రమణ స్వామి, వేణు ,కౌశిక్, దోర్నాల పాండు, కందుల యాదయ్య గౌడ్, తదితర అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు..

# మనుస్మృతి దహనం దళితుల మానవ హక్కుల దినోత్సవం

### దళిత రత్న, డా, బుర్రి వెంకన్న

కొండ మల్లేపల్లి డిసెంబర్ 25 వార్త మిర్రర్ కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ దేవరకొండ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఉరే సురేష్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి.మను స్మృతి దహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత. రత్న డా, బుర్రి వెంకన్న పాల్గొన్నారు వారు మాట్లాడుతూ మానవ సమాజంలో మనుషులని మనుషులుగా చూడలేని మన ధర్మ శాస్త్రాన్ని బాబా సాహెబ్ అంబేద్కర్.25 డిసెంబర్ 1927 ఒక సంవత్సరం మనస్మృతి దహనంతో భారతదేశ చరిత్రలో అస్పృశ కులాల మానవ హక్కులను గుర్తించబడిన రోజు అని ఆయన అన్నారు ప్రజా ధనం చేత నిర్మించిన నిర్వహించబడుతున్న పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు ప్రజా బావులు చెరువులు, ధర్మసత్రాలు ధర్మాస్పత్రులు దేవాలయాలు మొదలైన వాటిని అస్పృశ్య కులాల వారు వాడుకునేందుకు సదుపాయాలను వినియోగించుకునేందుకు హక్కులను వినియోగించుకునే ధైర్య సహసాలు నివక్షరాశులు అమాయకులైన అస్పృశ్యలకు లేవు సమాజాన్ని కులాల వాలిగా విభజించి నిచ్చెన మెట్ల వ్యవస్థ లో భాగంగా కులాల మధ్య అసమానత్వాలను సృష్టించి. నిమ్న. కులాల వారిచే ఊడిగం చేయించుకుంటూ మనలను పశువుల కంటే హీనంగా చూస్తున్నారు .ముస్లింలు క్రైస్తవులు ఆ నీరు తాగినా వారికి అభ్యంతరం లేదు మరి ముఖ్యంగా అస్పృశ్యుడు పెంచే పశువులు నీళ్లు తాగిన అగ్రకులస్తులు అభ్యంతరం చెప్పారు కానీ అస్పృశ్యుడు ఆ నీళ్లు ముట్టుకుంటే వారు చేసిన ప్రయాచితం మనల్ని ఎంతో బాధేస్తుంది ఆవు పేడ మూత్రము కు ఉన్న విలువ కూడా సాటి మనిషి అయిన అస్పృశ్యునికి వారు ఇవ్వకపోవడమే మనల్ని ఎంతో



ఆవేదనకు గురిచేస్తుంది కావునని మరోసారి ఇక్కడ సమావేశం కావడం జరిగింది ఈ సమావేశాన్ని ఈ సమావేశాన్ని కొనసాగిస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇలా మాట్లాడారు మతం మనిషి కోసమా మనిషి మతం కోసమా అన్న ప్రశ్నను లేవనెత్తారు అంతేకాకుండా ఉక్కు చక్రంలో నిర్మించబడ్డ కుల వ్యవస్థను బహటంగా నాశనం చేయడం మన దేహమంటూ 1927 డిసెంబర్ 25 రోజున రాత్రి 9 గంటలకు. బాబాసాహెబ్ అంబేద్కర్ మను స్మృతి దహనం చేశారని అని దళిత రత్న.డా .బుర్రి వెంకన్న గుర్తు చేశారు ప్రతి సంవత్సరం మనుస్మృతి.గ్రంథ పత్రులను దహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ. కార్యదర్శి కండెల వెంకన్న కొండమల్లేపల్లి కన్వీనర్ మేదరి ప్రసాద్ అన్యపాకసంజీవ.చంటి తదితర సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపి పార్టీలో నుంచి బిఆర్ఎస్ లో చేరికలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 25చౌటుప్పల్ మండలం గ్రామం ధర్మోజి గూడెం గ్రామ శాఖ బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిజెపి కాంగ్రెస్ పార్టీల నుండి బి ఆర్ఎస్ పార్టీలో మండల శాఖ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ సమక్షంలో దాసరి రామచంద్రం,బీజెపి నుండి ,వర్థం రాజు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నం లావణ్య మల్లేశం,గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల సింహాద్రి,యూత్ కమిటీ అధ్యక్షుడు యముడాల సాయికృష్ణ,మండల ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు,కార్మిక శాఖ ఉపాధ్యక్షులు ఎల్లంకి శ్రీనివాస్,మాజీ అధ్యక్షుడు ముప్పిడి నరేందర్ గౌడ్,మాజీ వార్డ్ మెంబర్లు జంగం నవీన్, పిసాటి బాలమని రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శి సామిడి బుచ్చిరెడ్డి. ఉపాధ్యక్షుడు శంకర్ గౌడ్, కోశాధికారి రాఘవేంద్ర చారి, యూత్ మాజీ అధ్యక్షులు గుడ్డేటి శ్రీకాంత్,జంగం సాయికిరణ్,సీనియర్ నాయకులు యమడాల మల్లేశం ,శంకర్ , ఎంగాలి రవీందర్ రెడ్డి,చిన్నం



శ్రవణ్,బొనకుర్తి శ్రీనివాస్, పిశాటి మనోహర్,సామిడి బాల్ రెడ్డి,గుర్రం నరసింహ, దాసరి లింగయ్య,యూత్ కార్యదర్శులు సామిడి నరేందర్ రెడ్డి , చెరుకు శ్రీశైలం, పాల్గొన్నారు.

## డిసెంబర్ 27,28 న జరిగే

## టోకెన్ సమ్మె ను విజయవంతం చేయాలి

### సీఐటీయూ జగిత్యాల కార్యదర్శి పులి మల్లేశం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 25గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై, ప్రభుత్వం ఇచ్చిన హామీల మ్యాన్ పేస్టు అమలు చేయాలని , మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని జీ వో నెంబర్ 51 సవరించాలని జీవో నెంబర్ 60 ప్రకారం కేటగిరీల వారీగా విధులు నిర్వహిస్తున్న వారికి వేతనాలు సవరించాలని పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని. వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రాంట్ కేటాయించి సిబ్బంది యొక్క వేతనాలు 010 పద్దు ట్రెజర్ ద్వారా ప్రతి నెలా ఒకటో తేదీన సిబ్బంది యొక్క బ్యాంక్ ఖాతా లో ప్రభుత్వం జమచేయాలని మూడు నెలల నుండి ఐదు నెలల పై ఉన్న పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు డిసెంబర్ 27,28 న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో అన్ని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం నందు రెండు రోజులు టోకెన్ సమ్మె కు పిలుపు నివ్వడం జరిగింది కావున మన జిల్లాలో కూడా మండల కేంద్రము లో ఎంపీడీఓ నందు టోకెన్ సమ్మె చేయాలని ఈ రెండు రోజులు జరిగే టోకెన్ సమ్మె ను జిల్లాలో జయప్రదం చేయాలని కోరుతూ ఈ టోకెన్ సమ్మె తోటి ప్రభుత్వం స్పందించకుంటే 2025 జనవరి 04 నుండి నిరవధిక సమ్మె లోకి వెళ్తున్నాం ఈ సమ్మె వలన ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే ప్రభుత్వానిదే బాధ్యత వహించాలి, మేమంతా ఈ ఒక సంవత్సరమంతా ప్రభుత్వానికి మా సమస్యల పై చెప్పుకుంటూ కలుస్తూ వచ్చాం అయిన స్పందించక పోవటం వలన శాంతియుతంగా ఉన్న మేము ఈ సమ్మెకు తీసుక పోయేంతవరకూ కూడా ప్రభుత్వం తీసుకురాకుండా తక్షణమే రాష్ట్ర జేఏసీ నీ చర్చలకు ఆహ్వానించి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ ఈ టోకెన్ సమ్మె విజయవంతం చేయాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జిల్లా జేఏసీ, సీఐటీయూ కన్వీనర్ పుప్పాల శ్రీకాంత్, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కోమటి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి పులి మల్లేశం ఒక ప్రకటన లో కోరారు.



## మిర్యాలగూడలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు, పలు చర్చిలలో ప్రార్థనలు



మిర్యాలగూడ డిసెంబర్ 25:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ డివిజన్ లోని వివిధ మండలాల్లో, పట్టణంలో క్రిస్మస్ వేడుకలలో భాగంగా వివిధ చర్చిలలో అర్ధరాత్రి బుధవారం మధ్యాహ్నం వరకు స్థానిక వినోభనగర్ లోని ఆర్సిఎం చర్చి, రంగ్రెజ్ బజార్, బంగారుగడ్డ బాప్టిస్ట్ చర్చి, సుందర్ నగర్, హౌజింగ్ బోర్డు కాలనీ, ఈదులగూడ, తాళ్లగడ్డ, బంగారుగడ్డ, ప్రకాష్ నగర్, ముత్తిరెడ్డికుంట చర్చిలలో ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కేక్ కట్ చేసి పంపిణీ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ, శాంతి సందేశం ఇచ్చిన ఏసు ప్రభువు బోధనలు ఆదర్శమని ఆయన తెలిపారు. ప్రేమ, కరుణ, మానవత్వాన్ని ప్రపంచానికి పంచిన ఏసు జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులకు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిసీసీ అధ్యక్షుడు కె.శంకర్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, సయ్యద్ మహబూబ్ అలీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, మండల పార్టీ అధ్యక్షులు కె.బసవయ్య గౌడ్, కాంతారెడ్డి. కాంతారెడ్డీ, గడ్డం వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ షేక్ జిందా, మేడ సురేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ అజహరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు పొలగాని వెంకటేష్ గౌడ్, కట్టెబోయిన రాంలింగయ్య, శంకర్ రెడ్డి, కె. రాంలింగయ్య, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..




## కుటుంబ సభ్యుల మధ్య అట్టహాసంగా

## జన్మదిన వేడుకలు జరుపుకున్న - రాపర్తి సురేష్ గౌడ్

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్, రాపర్తి సురేష్ గౌడ్ జన్మదిన సందర్భంగా పలువురు ప్రతినిధులు, కళాశాల అధినేతలు, మిత్రులు, ప్రముఖ నాయకులు,అధ్యాపకులు కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, రాపర్తి సురేష్ గౌడ్ కుటుంబ సభ్యులతో దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తన నివాసంలో కుటుంబ సభ్యుల మధ్య అట్టహాసంగా జన్మదిన వేడుకల్ని జరుపుకున్నారు, తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకొని, కుటుంబ సభ్యులకు, ప్రాంత చిన్న పిల్లలకు స్వీట్లు చిరు కానుకల్ని అందజేశారు, తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు



## భారతరత్న అటల్ బిహార్ వాజ్పేయి ఘనంగా శతజయంతి

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 25 భారతీయ జనతా పార్టీ ప్రథమ అధ్యక్షుడు, సుపరిపాలన యోధుడు,కవి,మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారి వాజ్ పేయి శత జయంతి సందర్భంగా చౌటుప్పల పట్టణ కేంద్రంలో మున్సిపల్,మండల శాఖ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగినది అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగినది. వర్తమాన రాజకీయాలకు దిశా నిర్దేశం చేసినటువంటి మహానాయకుడు వాజ్ పేయి అయన సేవలను కొనియాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమణగుని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశా యాదవ్, ముత్యాల భూపాలరెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్, దాసోజు బిక్షమాచారి, ఉడుగు వెంకటేశం గౌడ్, ఆలె చిరంజీవి, కైరం కొండ అశోక్, కట్ట కృష్ణ, దిండు భాస్కర్, ఉష్కాగుల నాగరాజు, మిరియాల రవి, కడవేరు పాండు బడుగు కృష్ణ, బాతరాజు ప్రవీణ్, పొలముని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

# రక్తదానం యువత సామాజిక బాధ్యతగా తీసుకోవాలి

దేవరకొండ డిసెంబర్ 25 వార్త మిర్రర్ :రక్తదానం సామాజిక బాధ్యతగా యువత తీసుకొని ముందుకు వెళుతూ ఆదర్శంగా నిలవాలని దేవరకొండ పట్టణ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. కీర్తిశేషులు అటల్ బిహారీ వాజపేయి 100వ జన్మదినాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 మంది రక్త యూనిట్స్ అందించారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ప్రాణాలు పోయే పరిస్థితి ఉంటుందని మహనీయుని జన్మదినాలు పురస్కరించుకొని ప్రతి సంవత్సరం లైన్స్ క్లబ్ శిబిరాన్ని నిర్వహిస్తుందని తెలిపారు యువత ప్రతి మూడు నెలలకు ఒకసారి 50 కిలోలు ఉన్న ప్రతి ఒక్కరూ అందించవచ్చని తెలిపారు ఆరోగ్యమైనటువంటి జీవితానికి రక్తం దానం చేయాలని ప్రాణాలకు ఊపిరి పోసే దాతలను లయన్స్ క్లబ్ ఎప్పుడు మరిచిపోదని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ, సెక్రటరీ సముద్రాల




ప్రభాకర్ ,జెర్సీ వనం బిక్షమయ్య ఎంజేఎఫ్ గాజుల రాజేష్, క్యాంపు చైర్మన్ గుద్దేటి జంగయ్య, వనం శ్రీనివాసులు, గోవిందు కొండయ్య, బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల అంజయ్య ,చండీశ్వర్, కాసుల శంకర్, అప్ప%శీ% అజయ్, కర్నాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు

# దేవరకొండలో మనుస్మృతి ప్రతుల దహనం

దేవరకొండ డిసెంబర్ 25 వార్త మిర్రర్ :ప్రజా సంఘాల నాయకులు బుధవారం నాడు దేవరకొండలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత, బహుజన ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో మనుస్మృతి (మనుధర్మ శాస్త్రం) గ్రంథం ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బహుజన మేధావి, అంబేద్కర్ వాది డాక్టర్ యేకుల రాజారావు,ప్రజా సంఘాలు జెఏసి నేత కంబాలపల్లి వెంకటయ్య లు మాట్లాడుతూ... అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేతృత్వంలో 1927 డిసెంబర్ 25న మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. మహారాష్ట్ర రాష్ట్రంలోని రాయ్ గడ్ జిల్లాలో మహద్ అనే చిన్న పట్టణంలో వేలాదిమంది సమక్షంలో ఈ మనుస్మృతి దహనం కార్యక్రమాని చేశారని వారు అన్నారు.మనిషిని మనిషిగా చూడని, నిచ్చెన మెట్ల కుల వ్యవస్థని ప్రోత్సహించే , మనుధర్మ శాస్త్రం మాకొద్దంటు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తన అనుచరులతో కలిసి మహద్ పట్టణంలొ సత్యాగ్రహ సదస్సు జరిగాక, అక్కడే ఒక చితి పేర్చి మనుస్మృతి దహన క్రతువుని నిర్వహించారు. ఇదే మనుస్మృతి దహన భూమి, బ్రహ్మనీయ సంస్కృతిని తగలబెట్టండి, అంటరానితన్నాని రూపుమాపండి వంటి నినాదలతో ఈ కార్యక్రమం జరిగిందని వారు అన్నారు . అప్పటినుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 25 మనుస్మృతి దహన దినం గా జరుపుకోవటం జరుగుతుందని వారు అన్నారు.దళిత బహుజన వర్గాల ప్రజలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం కోసం , ఆశయాలు, లక్ష్యాలు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు అడ్వకేట్ నూనె సురేష్, బోయిని చంద్రమౌళి, ఎర్ర ఆంజనేయులు,చోల్లేటి బాస్కర చారి, కట్రావత్ రాజు,సల్వాది పెద్దలు,పోట్ల ప్రభు, ఎర్ర వెంకటయ్య,కాలే వెంకటయ్య,నల్ల శేఖర్,అందుగుల లక్ష్మయ్య, పి శంకర్, జిల్లెల లక్ష్మయ్య,రాములు,వి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన తండాలకు ఇందిరమ్మ ఇళ్ల లో తొలి ప్రాధాన్యత ఇవ్వాలి

### సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందు నాయక్

దేవరకొండ డిసెంబర్ 25 వార్త మిర్రర్ :గిరిజన తండాలకు ప్రత్యేక కోటలో ఇందిరమ్మ ఇండ్లు తొలి ప్రాధాన్యంత ఇవ్వాలనీ సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందు నాయక్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం లో గత 20 సంవత్సరాల నుండి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు ఒక్క ప్రభుత్వం ఇల్లు మంజూరు కాలేదు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక టిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామనీ హామీలు ఇచ్చి ఇప్పటికే 10 సంవత్సరాలు గడిచిపోయిన ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు గిరిజనులకు ఇవ్వలేదు కనీసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ప్రతి ఒక్కరికి ఇస్తానని ఎలక్షన్లో ఇచ్చిన హామీలను ఇప్పుడు ప్రతి ఒక్క గ్రామంలో ఇల్లు లేని వారికి సర్వే జరిపిస్తుంది ఇది కేవలం స్థానిక ఎలక్షన్ దృష్టిలో ఉంచుకొని సర్వే కి లిస్టులకు పరిమితం కాకుండా ఇల్లు లేని గిరిజనులకు ఇందిరమ్మ ఇల్లు ప్రతి ఒక్కరికి ఇల్లు కేటాయించాలి గిరిజన తండాల కు గూడాల గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కోటాలు ఇందిరమ్మ ఇల్లు తొలి ప్రాధాన్యంతం కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చందు నాయక్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులు లంబాడీలు ఆదివాసులు 33 తెగలు ఇంకా పేదవారిగానే ఉన్నారని కనీసం సొంత ఇల్లు కట్టుకోలేని



పరిస్థితిలో గిరిజనులు పేదరికంతో బిక్కుబిక్కుమంటూ అరకూర వసతులు తో జీవనం సాగిస్తున్నారు పేదవారి సొంత ఇల్లు కట్టుకునే కల నెరవేరాలని ఆవేదన వ్యక్తం చేశారు.

# కుల సంఘాల భవనాలను వెంటనే ప్రారంభించాలి

మిర్యాలగూడ డిసెంబర్ 25:-( వార్త మిర్రర్) ఏడాది గడిచినా నిరూపయోగంగానే ఉన్న కుల సంఘాల భవనాలు. మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పి క్యాంపు ఆవరణలో మిర్యాలగూడ మునిసిపాలిటీ ఆధ్వర్యంలో టియుఎఫ్ఐడిసి కింద సుమారు 3 కోట్ల రూపాయల వ్యయంతో ఎస్సిల కోసం డాక్టర్ అంబేద్కర్కు భవనం, ఎస్టిల కోసం సంత్ సేవాలాల్ డి. రాగ్యానాయక్ భవన్, బిసిల కోసం మహాత్మా జ్యోతిరావు పూలే భవన్ ను ఒకొక్క భవనానికి కోటి రూపాయలు వెచ్చించి జూలై 12, 2019 అప్పటి రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. భవనాలలో కనీస సౌకర్యాలు కల్పించక ముందే ఎన్నికలు వస్తున్నాయని వర్చువల్ అప్పటి పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కెటీఆర్ ఆఘ మేఘాల మీద సెప్టెంబర్ 2023లో నల్లగొండ నుండి వర్చువల్ గా ప్రారంభించారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయినా ఆ భవనాలను ప్రారంభించలేదు. మునిసిపాలిటీ టీయుఎఫ్ఐడిసి కింద నిర్మించినందున నిర్వహణ బాధ్యతలు ఎవరు చేపట్టాలనే అజెండపై మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పెట్టిన కోరం లేక సమావేశం జరగక పెండింగ్ లో పడి పోయింది. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ టీ. భార్గవ్ మద్దతు దారులైన 12 మంది కౌన్సిలర్లు వస్తె కాంగ్రెస్ కౌన్సిలర్లు గైర్హాజరు కావడం జరుగుతూ నిర్వహణ తేల్చక వృధాగానే



ఉంచారు. బిసి భవనం విషయంలో బిసి సంఘాలు ఆందోళన చేసిన తాత్కాలికంగా ఆ సంఘాలకు కొన్ని రోజులు సమావేశాలు నిర్వహించేందుకు ఇచ్చారు. ఆయా కుల సంఘాల సమావేశాలకు భవనాలు ఇవ్వాలని నాయకులు కోరుతున్నారు.



## మానవాలి రక్షణకు ఏసుక్రీస్తు మార్గం

దేవరకొండ డిసెంబర్ 25 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణం బంజారా కాలనీలో షాలోమ్ చర్చిలో క్రిస్టమస్ పండుగను భక్తులు, విశ్వాసులు, కాలనీవాసులు ఆటపాటలతో ఆనంద గీతాల మధ్య ఘనంగా క్రీస్తు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. క్రీస్తు జన్మదిన సందర్భంగా కేకును మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, పాస్టర్ రమేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కలిసి కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ రమేష్ మాట్లాడుతూ... యేసే మార్గం జీవం సత్యం అని ఏసుక్రీస్తు 2000 సంవత్సరాల క్రితం దేవుడే మానవునిగా భూమి మీదకు వచ్చి రక్షకుడిగా నిల్చాడని ఆయన మార్గంలో సమాజమంతా నడవాలని కోరారు. అలంపల్లి నరసింహ మాట్లాడుతూ... క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రపంచంలో ఉన్నటువంటి ప్రజలందరూ పాడిపంటలు సుఖ సంతోషాలతో ఆనందంగా ప్రభు దయవల్ల ఆనందంగా సంతోషంగా ఉండాలని ఆ ప్రభువుని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... క్రైస్తవ విశ్వాసుల అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, పులిజాల గోవర్ధన్, పాస్టర్లు,సంఘ పెద్దలు,విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీలోకి విశాఖ డెయిరి

## చైర్మన్ ఆడారి ఆనంద్ , తొమ్మిదిమంది డైరెక్టర్లు

విశాఖపట్నం వార్త మిర్రర్ విశాఖ డెయిరీ అధినేత ఆడారి ఆనంద్ బీజేపీలో చేరారు ఆయనకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వా నించారు రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి ఆడారితోపాటు విశాఖ డెయిరి కి చెందిన తొమ్మిదిమంది డైరెక్టర్లు యలమంచిలి మున్సిపాలిటీ చైర్ పర్సన్ పి.రమణి కుమారి బీజేపీలో చేరారు ఆడారి ఆనంద్ కు రమణి కుమారి స్వయానా సోదరి ప్రధాని నరేంద్రమోదీ అభివృద్ధి పట్ల ఆకర్షితుడినై బీజేపీలో చేరానని, దేశం రాష్ట్రం అభివృద్ధి బీజేపీతోనే సాధ్య మన్నారు ఆడారి ఆనంద్ కుమార్ మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ 2047 కోసం చిత్తశుద్ధితో పని చేస్తానని చెప్పారు తనకు మద్దతిచ్చిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా,కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా,బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి,ఎంపీ సీఎం రమేష్,రాష్ట్ర మంత్రి సత్య కుమార్,ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు,బీజేపీ విశాఖ అధ్యక్షుడు మేడపాటి రవీంద్రకి ఆడారి ఆనంద్ ధన్యవాదాలు తెలిపారు రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు సేవా తత్పరుడైన ఆడారరి తులసీరావు కుటుంబం రాక పార్టీకి కొండంత అండన్నారు పురందేశ్వరి మోదీ నాయ కత్వాన్ని బలపరిచేవారితో కలిసి సాగుతామని ఆడారి చేరిక సందర్భంగా ఆమె చెప్పారు.



# రూ.6000 వద్ద లభించే బెస్ట్ స్మార్ట్‌ఫోన్‌లు

ప్రస్తుతం మార్కెట్లో లక్ష రూపాయల కంటే ఎక్కువ ఖరీదైన స్మార్ట్‌ఫోన్‌ల దగ్గర నుంచి రూ. 6వేలు ధర వద్ద లభించే ఫోన్‌ల వరకు ఉన్నాయి. ఈ కథనంలో ఆరువేల రూపాయల ధర వద్ద లభించే స్మార్ట్‌ఫోన్‌ల గురించి వివరంగా తెలుసుకుందాం.మార్కెట్లో అందుబాటులో ఉన్న 'ఇన్ఫినిక్స్ స్మార్ట్ 8' ధర కేవలం రూ.6,699 మాత్రమే. బ్యాంక్ కార్డులను ఉపయోగించి కొనుగోలు చేస్తే. ఇది రూ. 6వేలకు లభిస్తుంది. ఇందులో 3 జీబీ ర్యామ్, 64 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్, 5000 ఎంఏహెచ్ బ్యాటరీ, 6.6 ఇంచెస్ హెచ్‌డీ ప్లస్ డిస్‌ప్లే, రెండు కెమెరాలు మొదలైనవి ఉంటాయి. ఇది ఆక్టా కోర్ యూనిసోక్ T 606 ప్రాసెసర్ పొందుతుంది. రూ.6000 కంటే తక్కువ ధర వద్ద లభించే స్మార్ట్‌ఫోన్‌ల జాబితాలో ఐటెల్ ఆరా 05ఐ ఒకటి. ఇది 2 జీబీ ర్యామ్, 32 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ పొందుతుంది. యూనిసోక్ SC9863A1 ప్రాసెసర్ కలిగిన ఈ స్మార్ట్‌ఫోన్ 4000 ఎంఏహెచ్ బ్యాటరీ పొందుతుంది. దీని ధర రూ. 5749 మాత్రమే. మల్టిపుల్ కెమెరా ఆప్షన్స్ ఇందులో చూడవచ్చు. రూ.5669 వద్ద లభించే రెడ్‌మీ ఏ2 కూడా ఆరు వేల రూపాయల కంటే తక్కువ ధర వద్ద లభిస్తున్న స్మార్ట్‌ఫోన్‌లలో ఒకటి. ఆక్టా కోర్ ప్రాసెసర్ కలిగిన ఈ ఫోన్ 5000 ఎంఏహెచ్ బ్యాటరీ పొందుతుంది. ఇది 2 జీబీ ర్యామ్, 64 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ పొందుతుంది. 8 మెగాపిక్సెల్ డ్యూయెల్ కెమెరా సెటప్ ఈ స్మార్ట్‌ఫోన్‌లో లభిస్తుంది.

# విదేశీ విద్యా రుణాలు.. కీలకమైన 7 అంశాలు..



ఇటీవలి కాలంలో విదేశీ విద్యను కోరుకునే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. దీంతో విద్యా రుణాలకు కూడా డిమాండ్ నెలకొంది. వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన విద్యా రుణాలను అందించే నాన్%-%బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు ఈ ప్రక్రియలో కీలకంగా మారాయి. ఈ నేపథ్యంలో విద్యా రుణాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ముందు పరిగణనలోకి తీసుకోవాల్సిన 7 కీలకాంశాలపై అవగాహన కల్పించేందుకే ఈ కథనం.

మొత్తం ఖర్చులపై అవగాహన ఉండాలి: విద్యార్థులు విదేశీ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకున్నప్పుడు ట్యూషన్‌తో పాటు వసతి, జీవన వ్యయాలు, ప్రయాణ ఖర్చులు, బీమా, ఇతరత్రా అనుకోకుండా తలెత్తే ఖర్చులన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలి. తద్వారా ఎంత రుణం కోసం దరఖాస్తు చేసుకోవాలనేది తెలుస్తుంది. అవసరానికి మించి తీసుకోవడం శ్రేయస్కరం కాదు. ఈ లెక్కలు వేసుకోవడానికి ఎడ్యుకేషన్ లోన్ ఈఎంఐ కాల్‌క్యులేటర్, కాలేజ్ కోర్స్ ఎక్స్‌పెన్సెస్ కాల్‌క్యులేటర్ వంటి టూల్స్ ఉపయోగపడతాయి. సమగ్ర పరిశోధన అవసరం: ఈ దశ పూర్తయ్యాక, అందుబాటులో ఉన్న వివిధ రుణాల ఆప్షన్లు, అర్హతలు, వడ్డీ రేట్లు, మంజూరు విధానాలు, తిరిగి చెల్లింపులకు సంబంధించిన నిబంధనలు, సహ%-%రుణగ్రహీత అవసరాలు, హామీలు, ప్రాసెసింగ్ ఫీజులపై పరిశోధన

ఖర్చులన్నింటికీ సరిపోయేలా ఉండాలి: కొత్త తరం ఎన్‌బీఎఫ్‌సీలు సమగ్ర విద్యా రుణాలను అందిస్తున్నాయి. అంటే ట్యూషన్ ఫీజులు, ప్రయాణ ఖర్చులు, వసతి ఖర్చులు, లెర్నింగ్ డివైజెస్ కొనుగోలు, జీవన వ్యయాలు మొదలైన అన్నింటికీ ఉపయోగపడే విధంగా లోన్స్ ఇస్తున్నాయి. దీనివల్ల ఆర్థిక విషయాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా చదువు, కెరియర్‌పై దృష్టి పెట్టేందుకు వీలవుతుంది.

డాక్యుమెంటేషన్ ప్రధానం: విద్యార్థులు అవసరమైన అన్ని డాక్యుమెంట్ల చెక్‌లిస్ట్ తయారు చేసుకోవాలి. వాటన్నింటినీ సరిగ్గా సమర్పిస్తే సకాలంలో రుణాన్ని మంజూరు చేసే అవకాశాలు మెరుగుపడతాయి. వేల్యుయేషన్‌పై అవగాహన ఉండాలి: రుణ ప్రొఫైల్స్‌ను మదింపు చేసేందుకు విద్యార్థి%-%కేంద్రీకృత విధానాన్ని కొత్త తరం ఎన్‌బీఎఫ్‌సీలు అమలు చేస్తున్నాయి. సహ%-%రుణగ్రహీత ఆర్థిక నేపథ్యంపైనే ఆధారపడకుండా విద్యార్థి అకడమిక్ పనితీరు, ప్రవేశ పరీక్ష స్కోర్లు, ఎంచుకున్న కోర్సు .. యూనివర్సిటీ, భవిష్యత్తు ఉపాధి అవకాశాలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయి. వీలైనంత ముందుగా దరఖాస్తు చేసుకోవాలి: ముందస్తు అప్రూవల్ ప్రక్రియను పూర్తి చేయడానికి, పత్రాలు తనిఖీ చేయడానికి, రుణాన్ని ఖరారు చేయడానికి ఆర్థిక సంస్థకు కొంత సమయం అవసరవుతుంది. సంస్థను బట్టి అప్రూవల్ ప్రక్రియ వివిధ రకాలుగా ఉంటుంది కాబట్టి వీలైనంత ముందుగా దరఖాస్తు చేసుకుంటే నిర్ణీత సమయానికి రుణం మంజూరయ్యేలా చూసుకోవడానికి వీలవుతుంది.


స్మార్ట్ రీపేమెంట్ వ్యూహం ప్లాన్ చేసుకోవాలి: లోన్ తీసుకున్న తర్వాత నుంచి వడ్డీని కొంత కొంతగా కట్టుకుంటూ వెళ్లడం మంచిది. ఎందుకంటే గ్రేస్ పీరియడ్ ఉన్నప్పటికీ ఆ వ్యవధిలో వడ్డీ పడకుండా ఉండదు. ముందు నుంచి చెల్లించడం ప్రారంభిస్తే విద్యార్థులు ఆర్థికంగా మెరుగైన అలవాట్లను పెంపొందించుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుంది.




న్యూఢిల్లీ: డెట్ మ్యూచువల్ ఫండ్స్‌కు అక్టోబర్‌లో డిమాండ్ ఏర్పడింది. ఏకంగా రూ.1.57 లక్షల కోట్లను డెట్ ఫండ్స్ ఆకర్షించాయి. సెప్టెంబర్ నెలలో ఇదే విభాగం నుంచి రూ.1.14 లక్షల కోట్లు బయటకు వెళ్లిపోగా, మరుసటి నెలలోనే పరిస్థితుల్లో పూర్తి మార్పు కనిపించింది.ముఖ్యంగా డెట్‌లో మొత్తం 16 కేటగిరీలకు గాను 14 విభాగాల్లోకి నికరంగా పెట్టుబడులు వచ్చాయి. దీంతో డెట్ ఫండ్స్ నిర్వహణలోని మొత్తం ఆస్తులు (ఏయూఎం) 11 శాతం వృద్ధితో అక్టోబర్ చివరికి రూ.16.64 లక్షల కోట్లకు పెరిగాయి. సెప్టెంబర్ చివరికి ఇవి రూ.14.97 లక్షల కోట్లుగా ఉన్నట్టు మ్యూచువల్ ఫండ్స్ సంస్థల అసోసియేషన్ (యాంఫి) గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# హైదరాబాద్‌లో రియల్టీ జోరు!

**హైదరాబాద్‌లో గృహ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. దేశంలోని ఏడు మెట్రో నగరాల్లోని ఇళ్ల అమ్మకాల్లో హైదరాబాద్ వాటా 12 శాతంగా ఉంది. ఈ ఏడాది జూలై-సెప్టెంబర్(క్యూ3)లో నగరంలో 12,700 గృహాలు అమ్ముడుపోగా.. 13,900 యూనిట్లు సిద్ధం అయ్యాయి. క్యూ2తో పోలిస్తే విక్రయాలు 16 శాతం క్షీణించగా.. కొత్తగా సిద్ధమైనవి ఒక శాతం పెరిగాయని అనరాక్ తాజా అధ్యయనం వెల్లడించింది.గృహ విక్రయాల్లో పశ్చిమ హైదరాబాద్ హవా కొనసాగుతోంది.**



క్యూ3లో అమ్ముడైన ఇళ్లలో 53 శాతం వెస్ట్ జోన్‌లోనే జరిగాయి. ఆ తర్వాత నార్త్‌లో 28 శాతం, సౌత్‌లో 13 శాతం, ఈస్ట్‌లో 4 శాతం, సెంట్రల్ హైదరాబాద్‌లో ఒక శాతం విక్రయాలు జరిగాయి. నగరంలో అపార్ట్‌మెంట్ల చదరపు అడుగు ధర సగటున రూ.7,150లుగా ఉన్నాయి.

**లక్ష దాటిన ఇన్వెంటరీ..**

హైదరాబాద్‌లో తొలిసారిగా ఇన్వెంటరీ లక్ష యూనిట్లను దాటింది. ఈ ఏడాది మూడో త్రైమాసికం నాటికి నగరంలో 1.01 లక్షల గృహాల ఇన్వెంటరీ ఉంది. దేశంలోని ఇన్వెంటరీలో 18 శాతం నగరానిదే. అత్యధికంగా పశ్చిమ హైదరాబాద్‌లో 60 శాతం, నార్త్‌లో 25 శాతం ఇన్వెంటరీ ఉంది.

**3%-%5 శాతం ధరల వృద్ధి..**

నగరంలో మూడు నెలల్లో గృహాల అద్దెలు 1%-%4 శాతం, అపార్ట్‌మెంట్లలో చదరపు అడుగుకు ధరలు 3%-%5 శాతం మేర పెరిగాయి. ఆదిభట్లలో చ.అ. ధర సగటు రూ.4,650, ఎల్బీనగర్‌లో రూ.6,800, మియాపూర్‌లో 6,700, కొండాపూర్‌లో రూ.8,600, గచ్చిబౌలీలో రూ.8,900లుగా ఉన్నాయి. ఇక అద్దెలు డబుల్, ట్రిపుల్ బెడ్ రూమ్‌లకు నెలకు ఆయా ప్రాంతాల్లో రూ.14 వేల నుంచి రూ.42 వేలుగా ఉన్నాయి.

**లగ్జరీ గృహాలే ఎక్కువ..**

నగరంలో క్యూ3లో 13,900 యూనిట్లు సిద్ధం కాగా.. లగ్జరీ గృహాలు అత్యధికంగా ఉన్నాయి. రూ.1.5 కోట్లకు పైగా ధర ఉన్న ప్రీమియం ఇళ్ల వాటా 60 శాతంగా ఉంది. విభాగాల వారీగా చూస్తే.. రూ.40%-%80 లక్షల ధర ఉన్న గృహాల వాటా మూడు శాతం, రూ.80 లక్షల నుంచి రూ.1.5 కోట్ల ఉన్న యూనిట్ల వాటా 37%, రూ.1.5%-%2.5 కోట్ల ధర ఉన్న ఇళ్ల వాటా 40%, రెండున్నర కోట్ల కంటే ఎక్కువ ధర ఉన్న యూనిట్ల వాటా 20 శాతంగా ఉంది.



## క్రైస్తవులకు కూటమి ప్రభుత్వంలో సముచిత స్థానం ఎమ్మెల్యే పల్లా

విశాఖపట్నం వార్త మిర్రర్ గాజువాక యునైటెడ్ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలను ప్రారంభించిన తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా,యేసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి శిరోధార్యం అని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.కొత్త గాజువాక,బీసీ రోడ్ లోని యునైటెడ్ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు సంఘం అధ్యక్షుడు పుచ్చా విజయ్ కుమార్ అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు.పల్లా ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో క్రైస్తవులకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.జెరూసలేం వెళ్లే భక్తుల కోసం ప్రభుత్వం రూ.150 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు క్రైస్తవులకు అన్ని విధాలా తగిన ప్రాధాన్యతను కల్పిస్తున్నారని చెప్పారు.అనంతరం సంఘ సభ్యులు ఎమ్మెల్యే పల్లాను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి మనోహర్,కోశాధికారి ఎబ్బె మోసెస్,ఉపాధ్యక్షుడు ఆనందరావు,వై డిసుధాకర్,పెంటారావు,టీడీపీ సీనియర్ నాయకుడు సుమన్,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు



# మ్యూచువల్ ఫండ్ ఎంపిక ఎలా?

ఒక మ్యూచువల్ ఫండ్‌ను దీర్ఘకాలానికి ఎంపిక చేసుకునే సమయంలో గత పనితీరుపై ఆధారపకుండా.. చూడాల్సిన ఇతర అంశాలు ఏవి? %-% వినుత్ రాయ్ కేవలం గత పనితీరుపైనే ఆధారపడడం తప్పుదోవలో పయనించడమే అవుతుంది. ఏదైనా ఒక మ్యూచువల్ ఫండ్ 100 శాతం రాబడులు ఇచ్చిందంటే, అంతకంటే ముందుగానే ఆ పథకంలో ఇన్వెస్ట్ చేసిన వారికి అది విలువ సమకూర్చినట్టు అవుతుంది. కొత్తగా అదే పథకంలో ఇన్వెస్ట్ చేసే వారికి గత పనితీరు కేవలం ఒక సూచికే అవుతుంది. అంతేకానీ భవిష్యత్ రాబడులకు హామీ కాదు. ఒక మ్యూచువల్ ఫండ్ గత పనితీరు అన్నది మార్కెట్ల ఎత్తు, పల్లాల్లో ఎలా పనిచేసిందో తెలుసుకునేందుకు ఉపకరిస్తుంది.కొన్ని ఫండ్స్ నష్టాల నుంచి కోలుకోవడానికి చాలా సమయం పట్టొచ్చు. కొన్ని వేగంగా కోలుకుంటాయి. దీనికి కారణం అంతర్గతంగా అవి పెట్టుబడులకు ఎంపిక చేసుకున్న కంపెనీలే. కనుక ఒక ఫండ్‌ను ఎంపిక చేసుకునే ముందు.. పోటీ పథకాలతో పోల్చి చూస్తే పనితీరు ఎలా ఉందన్నది విశ్లేషించాలి. అదే విభాగం సగటు పనితీరు, ఆ విభాగంలోని పోటీ పథకాలతో పోల్చితే మధ్య, దీర్ఘకాలంలో రాబడులు ఎలా ఉన్నాయన్నది పరిశీలించాలి. స్వల్పకాల రాబడులు అంత ఉపయోకరం కాదు. నిర్ణీత కాలంలో పథకంలో రాబడులు స్థిరంగా ఉన్నాయా? అని కూడా చూడాలి. బుల్ మార్కెట్లలో నిదానంగా ర్యాలీ చేసి, మార్కెట్ కరెక్షన్లలో తక్కువ నష్టాలకు పరిమితం చేసే విధంగా పథకం సామర్థ్యాలు ఉండాలి. అలాంటప్పుడు ఆ పథకం రాబడుల పరంగా నిరాశ మిగల్చదు. ఫండ్ మేనేజర్ ట్రాక్ రికార్డు (పనితీరు) కూడా పరిశీలించాలి.పథకం పనితీరు ఫండ్ మేనేజర్ ప్రతిభ వల్లే అయితే, సదరు ఫండ్ మేనేజర్ రాజీనామా చేసి వెళ్లిపోతే అది ప్రతికూలంగా మారొచ్చు. అంతేకాదు ఇన్వెస్టర్ వ్యవహార శైలి కూడా దీర్ఘకాల రాబడులను ప్రభావితం చేస్తుంది. మార్కెట్ల పతనాల్లో ఆందోళన చెందకుండా, పెట్టుబడుల విధానానికి కట్టుబడి ఉండాలి. మార్కెట్ ఉత్థాన పతనాల్లోనూ క్రమం తప్పకుండా ఇన్వెస్ట్ చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి.